ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు 7న



నల్లకుంట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంకు ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన' ఆధ్వర్యంలో ఈ నెల 7న ముషీరాబాద్ మెయిన్ రోడ్డు మెట్రోస్టేషన్ సమీపంలో గల ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాలకు చెందిన ఆసక్తి గల మహిళలు పాల్గొనవచ్చు. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి, ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలి. ముగ్గుల్లో గొబ్బెమ్మలు, బతుకమ్మలను పేర్చుతూ పువ్వులు, రంగులతో అందంగా అలంకరించుకోవచ్చు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 6వేలు, ద్వితీయ బహుమతి రూ. 4వేలు, తృతీయ బహుమతి 3వేలు అందజేస్తారు. ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఉంటాయి. వివరాలకు 9985411022, 9700637537 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

ముషీరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిజ్జి కనకేష్ కుమార్ ఆధ్వర్యంలో 28వ అయ్యప్ప మహాపడిపూజ గురువారం ముషీరాబాద్ డివిజన్‌లోని భరత్‌నగర్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రం అయ్యప్పస్వామిని పల్లకిలో ఊరేగించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, కార్పొరేటర్లు సుప్రియానవీన్‌గౌడ్, పావని వినయ్‌కుమార్, బీజేపీ నాయకులు సదానంద్ ముదిరాజ్, శివాజీ, లక్ష్మణ్, అరుణ్ పాల్గొన్నారు.

కవాడిగూడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): దోమలగూడ గగన్‌మహల్‌లో సలంద్రి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపడిపూజకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్‌ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠాజైసింహ, బీఆర్‌ఎస్ నేతలు ఎన్‌డీ సాయికృష్ణ, రాజశేఖర్‌గౌడ్, శ్రీకాంత్ తోపాటు అయ్యప్పస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● దోమలగూడ దేవీ ప్రసాద్‌బాగ్‌లో టి.మధుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడిపూజకు ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు టి.రవీందర్ హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కిట్టు గురుస్వామి, కుట్టీ, డి.లక్ష్మణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

శబరిమళకు బయలుదేరిన స్వాములు

చిక్కడపల్లి, జనవరి4(ఆంధ్రజ్యోతి): 41 రోజులపాటు స్వామిఅయ్యప్ప దీక్షలు నిర్వహించిన 10 మంది గురుస్వాములు, కన్నెస్వాములు గురువారం శబరిమళకు బయలుదేరారు. గురుస్వాములు, కత్తిస్వాములు, కన్నెస్వాములు, సత్యనారాయణ, భాస్కర్, ప్రభాకర్, ప్రసాద్, ఆశ్రిత్, అఖిల్,రాకేష్, అవినాష్, అభినవ్, నైనిక తదితరులు శబరికి బయలుదేరిన వారిలో ఉన్నారు.



నాంపల్లిలోని ఎగ్జిబిషన్ సొసైటీలో సెయింట్ ఎంట్రప్రెన్యూర్ స్టాల్స్‌లోని ఒక పెవిలియన్‌కు భాగ్యరెడ్డి వర్మ పేరు పెట్టాలని మంత్రి శ్రీధర్‌బాబుకు ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు గురువారం వినతిపత్రం సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో మునిస్వామి, కోశాధికారి పి.గౌతమ్, వినయ్‌కుమార్ ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు మునిస్వామి, కోశాధికారి పి.గౌతమ్, వినయ్‌కుమార్ ఉన్నారు.

- కవాడిగూడ జనవరి 4 (ఆంధ్రజ్యోతి)



నిరుద్యోగులు గురువారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కలిసి తెలంగాణ ఉద్యమకారులు, నిరుద్యోగుల సమస్యలను వివరించారు. కార్యక్రమంలో మధు, నరేష్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

- చిక్కడపల్లి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి)



త్వరలో అయోధ్యలో రామమందిరం ప్రారంభం కానున్న సందర్భంగా గురువారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఎంఎస్ రామారావు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా. శ్రీనివాస్‌స్వామి కలిసి హనుమంతుని ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

- చిక్కడపల్లి (ఆంధ్రజ్యోతి)



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గురువారం కవాడిగూడ డివిజన్ కాంగ్రెస్ మహిళా కమిటీ అధ్యక్షురాలు కవిత కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

- కవాడిగూడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి)



కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యాశాఖ, బీసీ వెల్ఫేర్ కార్యదర్శి బుర్ర వెంకటేశం, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నర్సయ్య, సుధాకర్‌గౌడ్ తదితరులు

- రాంనగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి)



రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌గా నూతనంగా నియమితులైన ఏ.సుదర్శన్‌రెడ్డిని ఆయన నివాసంలో తెలంగాణ న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు, తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

- కవాడిగూడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి)

డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణకు కృషి



విద్యానగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

రాంనగర్/ముషీరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. అడిక్‌మెట్ డివిజన్‌లోని విద్యానగర్ నమ్రత అపార్ట్‌మెంట్ వద్ద రూ.13 లక్షల వ్యయంతో, ముషీరాబాద్ డివిజన్‌లోని శాస్త్రీ నగర్‌లో రూ. 12లక్ష వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ముఠాగోపాల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పైప్‌లైన్ పనులను జలమండలి అధికారులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. తవ్వినచోట వెంటనే రోడ్డు ప్యాచ్‌వర్క్‌లను కూడా నిర్వహించాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, డీజీఎం మోహన్‌రాజ్, మేనేజర్ సాయి, బీఆర్‌ఎస్ నాయకులు ముఠా జైసింహ, బల్ల శ్రీనివాస్‌రెడ్డి, కె.సురేందర్, మాధవ్, చిట్టి, రవియాదవ్, డాక్టర్ విజయలక్ష్మి, ఖలీల్, శ్రీధర్‌రెడ్డి, అరుణ్, డి.శివముదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్, దీన్‌దయాల్‌రెడ్డి, పూసగోరక్‌నాథ్, ఏయిర్‌టెల్ రాజు, నవీన్‌గౌడ్, బద్రినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బీజేపీ నేతలు పూస రాజు, గౌరీశంకర్, తదితరులు

కిషన్‌రెడ్డిని ఆహ్వానించలేదని బీజేపీ నిరసన

అడిక్‌మెట్ డివిజన్ విద్యానగర్, ముషీరాబాద్ డివిజన్‌లోని శాస్త్రీనగర్‌లో గురువారం డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని ఆహ్వానించని జలమండలి అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూస రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభించిన చోటే బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పూస రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రోటోకాల్ పాటించకుండా అభివృద్ధి పనులు ప్రారంభించడం తగదన్నారు. ఇకముందు ఇలాంటి ఘటనలు జరిగితే అభివృద్ధి పనులను అడ్డుకుంటామని, జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌరీశంకర్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆర్.నరేష్, నాయకులు లక్ష్మణ్‌రావు, డి.నర్సింగ్‌రావు, కిషోర్, సంఘం ప్రవీణ్, నాగరాజు, శ్రీకాంత్, దాసు తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

గోల్నాక, జనవరి 4(ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గురువారం గోల్నాక డివిజన్ గోవింద్‌నగర్‌లో రూ.29.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన బస్తీలో పర్యటించి తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గండికోట జనార్దన్, ఆర్.కె.బాబు, బి.నర్సింగ్‌రావు యాదవ్, నర్సింగ్ యాదవ్, రెడపాక రాము, సురేష్‌గౌడ్, కె.లక్ష్మణ్ గౌడ్, కొమ్ము నర్సింగ్‌రావు, బి.జగ్గుయాదవ్, అనిత, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



డ్రైనేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ లావణ్యశ్రీనివాస్‌గౌడ్

సేవాభావంతోనే సమాజంలో గుర్తింపు

బర్కత్‌పుర, జనవరి 4(ఆంధ్రజ్యోతి): సేవాభావంతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గురువారం బర్కత్‌పుర బ్రహ్మకుమారి సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఆయన సతీమణి కాలేరు పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మకుమారి సంస్థ సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులకు జ్ఞాపిక అందజేశారు.

ప్రజా రవాణా వ్యవస్థ బలపడింది: కోదండరాం

రాంనగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా రవాణా వ్యవస్థ బలపడిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆర్టీసీ ప్రాధాన్యం పెరిగిందని ప్రొఫెసర్ ఎం.కోదండరాం పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో దెబ్బతిన్న ఆర్టీసీని అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి కార్యాచరణ ప్రణాళిక చేపట్టబోతున్నారని తెలిపారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని వీఎస్టీ ఫంక్షన్ హాల్‌లో ఐఎన్‌టీయూసీ అనుబంధ సంస్థ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సికింద్రాబాద్, హైదరాబాద్ రీజియన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోదండరాం హాజరై మాట్లాడారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమూద్, వైస్ చైర్మన్ జక్కుల మల్లేశం, అదనపు ప్రధాన కార్యదర్శి అబ్రహం మాట్లాడారు. ఆర్టీసీలోని వెల్ఫేర్ కమిటీలను రద్దు చేసి యూనియన్‌లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.సత్యానారాయణరెడ్డి, ఆర్.డి.చంద్రశేఖర్, నాగన్నగౌడ్, తిరుమలేష్, జె.గోపాల్, అఫ్జల్‌ఖాన్ పాల్గొన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న ప్రొఫెసర్ కోదండరాం, రాజిరెడ్డి, మహమూద్, కోట నీలిమ, తదితరులు

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి: మంత్రి సీతక్క

రాంనగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర చైర్మన్ బాలగొని బాల్‌రాజ్‌గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంత్రికి వివరించామని తెలిపారు.

మంత్రికి సత్కారం

చిక్కడపల్లి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): మంత్రి సీతక్కను తెలంగాణ మున్నూరుకాపు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరె దశరథం తదితరులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాభవన్‌లో సీతక్కను కలిసి మున్నూరుకాపుల సంక్షేమానికి సహకరించాలని, కోరారు. ప్రధాన కార్యదర్శి మహేందర్, కిషన్ పాల్గొన్నారు.



తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారగోని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంత్రి, సీతక్క జీవిత చరిత్రపై రాసిన కవితతో తయారు చేసిన ఫొటోను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సీతక్కకు ఆయన గురువారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సీహెచ్ నిర్మలారెడ్డి, కార్టూనిస్ట్ శ్రీరామ్, బొమ్మ వెంకటేష్, ప్రణీత్ పాల్గొన్నారు.

- కవాడిగూడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి)



పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆకట్టుకున్న ప్రవచన ప్రసంగం

చిక్కడపల్లి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): మోహన్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో గురువారం రాత్రి శివభక్తివైభవంపై ప్రవచనప్రసంగ కార్యక్రమం జరిగింది. చారిత్రక నవలాచక్రవర్తి ముదిగొండ శివప్రసాద్, శివతత్వంపై ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన భక్తి, సంగీత, నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మొదట పేదలకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, దేవేందర్, రామ్మోహన్, పద్మావతి, గాంధి, సీతమ్మ, రామకృష్ణ, అనిత, స్వరూప పాల్గొన్నారు.

సారస్వత పరిషత్తు వచన కవిత అధ్యయన శిబిరం

గోషామహల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సారస్వత పరిషత్తు ఇటీవల నిర్వహించిన యువ రచయిత్రుల సమ్మేళనానికి కొనసాగింపుగా ఫిబ్రవరి 11న వచన కవిత్వంలో అధ్యయన శిబిరం నిర్వహిస్తున్నట్లు పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య తెలిపారు. అబిడ్స్ తిలక్ రోడ్డులోని పరిషత్తు ప్రాంగణంలో నిర్వహించే ఈ శిబిరంలో కవిత్వ భాషా శైలి, శీర్షిక, వస్తువు, శిల్పం, ఎత్తుగడ, నిర్వహణ ముగింపు మొదలైన అంశాలపై ప్రముఖ కవులు, విమర్శకులు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. యువ రచయిత్రుల సమ్మేళనంలో పాల్గొన్న వారిలో సుమారు 50 మందిని వారి కవితలను పరిశీలించి ఎంపిక చేశామని.. ఎవరైనా పాల్గొనదలిస్తే ఇటీవల రాసిన స్వీయ కవితను, ఇతర వివరాలతో దరఖాస్తు చేస్తే ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. దరఖాస్తులను 9603727234 వాట్సాప్ నంబర్‌కు ఈ నెల 12వ తేదీలోపు దరఖాస్తులను పంపాలని కోరారు.

పోగొట్టుకున్నవారికి ఫోన్లు అందజేత

చిక్కడపల్లి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న దాదాపు 29 ఫోన్‌లను పదిహేను రోజుల వ్యవధిలో ట్రేస్ చేసి చిక్కడపల్లి పోలీసులు లబ్ధిదారులకు అందజేశారు. గురువారం పీఎస్‌లో ఫోన్‌లు పోగొట్టుకున్న 15మందికి స్టేషన్ ఎస్‌హెచ్‌వో ఏరుకొండ సీతయ్య ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఫోన్లను ట్రేస్ చేయడంలో చాకచక్యంగా పనిచేసిన క్రైమ్ కానిస్టేబుల్ ప్రశాంత్‌ను ఇన్‌స్పెక్టర్ అభినందించారు.



బాధితులకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య

టీసీసీ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్



బర్కత్‌పుర, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ (టీసీసీ) రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలోని టీసీసీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు డా. రాజ్‌నారాయణ ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 40 సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు, శాంతి, మతసామరస్యం, కేన్సర్, క్షయ, ఎయిడ్స్ వ్యాధి నివారణ, పర్యావరణ పరిరక్షణ, డ్రగ్స్ వ్యతిరేకం, కిడ్నీ, గుండె, కాలుష్య నివారణతోపాటు మహిళా, శిశు, విద్యార్థి, యువజన సంక్షేమం, అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన


చిక్కడపల్లి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్‌లోని మాధవరావు లేన్, వీవీగిరినగర్ నుంచి ఆర్‌సీరెడ్డి సెంటర్‌వైపు వెళ్ళే వీధి, చిక్కడపల్లి స్ట్రీట్ నెం. 1, జగదాంబ హాస్పిటల్ పరిధిలో రూ. 67లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ గురువారం పరిశీలించారు. అనంతరం వీవీ గిరినగర్‌లో అధికారులతో కలిసి పర్యటించి రోడ్డు పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె జీహెచ్‌ఎంసీ ఏఈ అబ్దుల్‌సలామ్‌తో మాట్లాడుతూ ఎలాంటి జాప్యం లేకుండా పనులు కొనసాగించాలని సూచించారు. బీజేపీ నేత వినయ్, నర్సింగ్‌రావు, బండారి భారత్, లక్ష్మణ్ యాదవ్, సాయికుమార్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మట్టికుప్పల తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కె.రవిచారి

మట్టి, చెత్త కుప్పలను తొలగించాలి: కె.రవిచారి

రాంనగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాంనగర్ డివిజన్‌లోని కాలనీలు, బస్తీల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తకుప్పలను వెంటనే తొలగించేందుకు జీహెచ్‌ఎంసీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కార్పొరేటర్ కె.రవిచారి డిమాండ్ చేశారు. డివిజన్‌లోని బాగ్‌లింగంపల్లి, ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్‌లో పేరుకుపోయిన చెత్త, మట్టికుప్పలను తొలగించే పనులను గురువారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బెజవాడ రవీందర్, బస్తీవాసులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ కరాటే చాంపియన్‌లతో కృష్ణాయాదవ్, అమృత, తదితరులు

అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్‌లో సత్తాచాటిన విద్యార్థులు

నల్లకుంట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : గత నెల డిసెంబర్ 30, 31న డెహ్రాడూన్‌లో జరిగిన 6వ అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్‌లో అంబర్‌పేట నియోజకవర్గంలోని నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్ కేర్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు 4 స్వర్ణ, 9 వెండి, 11 కాంస్య పతకాలు సాధించారు. విద్యార్థులు వీధుల, సోమనాథ్, అఖిల్, హిమకేష్ స్వర్ణ పతకం, లాస్య, యశ్వంత్, బసంత్, విఘ్నేశ్వరీ, చైత్ర, భాస్కర్ వెండి, కాంస్య పతకాలు, సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులకు గురువారం స్కూల్ ఆవరణలో ఆత్మీయ అభినందన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్, నల్లకుంట కార్పొరేటర్ యాకర.అమృతలు హాజరై విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్‌లు అందజేసి, ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● నల్లకుంట డివిజన్‌లోని నర్సింహబస్తీలోని కమ్యూనిటీహాల్‌లో ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, నల్లకుంట కార్పొరేటర్ అమృత గురువారం సందర్శించారు. అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు.

లూయిస్ బ్రెయిలీ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

రాంనగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): లూయిస్ బ్రెయిలీ అంధులకు మరో జన్మ ప్రసాదించారని, ఆ మహనీయుని జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పి.సాయిబాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి అఖిల భారత దివ్యాంగుల సంక్షేమ సంస్థ జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పి.సాయిబాబా హాజరై లూయిస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పి.బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు పెద్దోజు రవీంద్రాచారి, నగు నగేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



లూయిస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పి.సాయిబాబా, తదితరులు

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు



అంబర్‌పేట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తికి తీవ్రమైన గాయాలైన సంఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ అశోక్ వివరించారు. గురువారం మధ్యాహ్నం 1 గంట సమయంలో తిలక్‌నగర్ చౌరస్తా సమీపంలో ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్రమైన గాయాలు అయ్యాయని అంబర్‌పేట పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే స్పందించి బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి సుమారు 50 ఏళ్ల వయసు ఉండోచ్చని పోలీసులు తెలిపారు. గాయపడ్డ వ్యక్తికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే 8712661269, 8712660595 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

స్పెషల్ రైలులో దొంగతనం

బర్కత్‌పుర, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): స్పెషల్ రైలులో ప్రయాణికుని బంగారు, వెండి ఆభరణాలు, నగదును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్‌లోని కోహిడ్ ప్రాంతానికి చెందిన ఆశయ్య కుమారుడు బి.శివకుమార్(38) తిరుపతి స్పెషల్ రైలులో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యలో బీబీనగర్ పగిడిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో బ్యాగులో చూసుకున్నాడు. 26.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 9 తులాల వెండి ఆభరణాలు, వెయ్యి రూపాయల నగదు కనిపించలేదు. గురువారం రాత్రి కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నల్గొండ రైల్వే స్టేషన్‌కు కేసు బదిలీ చేసినట్లు తెలిపారు.